క్లుప్తంగా

ప్రజలకు అందుబాటులో ఉంటా..

రామచంద్రపురం రూరల్: త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. మండలంలోని ఓదూరు, నరసాపురపుపేట, యనమదల, చోడవరం గ్రామాల్లో నాయకులతో కలసి ఆయన గ్రామ పెద్దలు, పార్టీ అభిమానులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు మేలు చేకూరేలా పథకాలు అమలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. నాయకులు కట్టా సూర్యనారాయణ, నరాల ఏడుకొండలు, ఇళ్ల సూర్యనారాయణ, జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు, జగన్నాయకులపాలెం సర్పంచ్ అనిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన



రామచంద్రపురంలో మోడల్ పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న అబ్జర్వర్ రాజేశ్వర్ గోయల్

రామచంద్రపురం: రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్, హిమాచల్ ప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి రాజేశ్వర్ గోయల్ ఎన్నికల ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించి ఇంత వరకూ ఎంత మంది నామినేషన్లు వేశారనే తదితర వివరాలను ఆర్వో ఎస్.సుధాసాగర్‌ను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేసిన వారి వివరాలను, నోటీస్ బోర్డు వద్ద ప్రకటనలను పరిశీలించారు. అనంతరం స్థానిక చింతపల్లి సూరన్ననగర్ మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.

చలివేంద్రం ప్రాంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఫైర్ ఆఫీసర్ నాగేశ్వరరావు, చక్రవర్తి

రామచంద్రపురం: స్థానిక రాజగోపాల్ సెంటర్‌లోని సీతారామ భక్త వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద లారీ ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడు గన్నమని చక్రవర్తి తల్లి భానుమతి జ్ఞాపకార్థం గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా రామచంద్రపురం పట్టణ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ నాగేశ్వరరావు, డాక్టర్ చెలికాన్ రామారావులు పాల్గొని దీనిని ప్రారంభించారు. కార్యక్రమంలో లారీ ఓనర్స్ యూనియన్ కార్యదర్శి తోరం శ్రీనివాసరావు, భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దళితుల ఆత్మీయ సదస్సు విజయవంతం చేయండి

రాయవరం: ఈ నెల 28వ తేదీన సాయంత్రం 5 గంటలకు మండపేట బస్టాండ్ సెంటర్ సమీపంలో ఉన్న సూర్యమహల్ ఫంక్షన్ హాల్లో జరిగే మండపేట నియోజకవర్గ స్థాయి ౖవైస్సార్ సీపీ దళితుల ఆత్మీయ సదస్సు౹ను విజయవంతం చేయాలని దళిత నాయకులు విజ్ఞప్తి చేశారు. రాయవరంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి సురేష్‌కుమార్, వైఎస్సార్ సీపీ నేతలు సాదే రామ్మూర్తి, తవిటికి రత్నకుమార్, నీతిపూడి మధుబాబులు గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో గడచిన ఐదేళ్లలో దళితులకు జరిగిన మంచి వివరించనున్నట్టు తెలిపారు. విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పీటీసీ చిన్నం అపర్ణాదేవి, సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, ఉప సర్పంచ్ నున్న ప్రదీప్‌కుమార్, చుక్కా శేషు, దార్ల సతీష్, కత్తుల బాబి తదితరులు పాల్గొన్నారు.

తాపేశ్వరంలో జోరుగా ఎన్నికల ప్రచారం

మండపేట: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలోను అమలు కావడం లేదని ఎంపీపీ మాజీ అధ్యక్షుడు నాగిరెడ్డి రాంబాబు పేర్కొన్నారు. గురువారం తాపేశ్వరం గ్రామంలో ఆయన వైఎస్సార్ నాయకులు గ్రంథి సూరిపండు, అడవి కుమార్, కొమ్మన కుమార్, గరగ సతీష్ తదితరులతో ఇంటింటికీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు, ఇళ్ల స్థలాల పంపిణీ వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తోట త్రిమూర్తులును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

మలేరియా దినోత్సవ ర్యాలీ

రాయవరం: మండలంలోని రాయవరం, మాచవరం పీహెచ్‌సీల పరిధిలో గురువారం మలేరియా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు రమ్యశ్రీ, ఎం.శ్రీనివాస్, కె.మణికంఠ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో దోమకాటు వలన ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ముఖ్యంగా మలేరియా, డెంగీ వంటి వ్యాధులకు గురవుతున్నారన్నారు. ర్యాలీలో హెచ్ఎస్‌లు ఎ.గోపాలకృష్ణ, జె.శంకర్ పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ స్వరాజ్యం

- రామచంద్రపురం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సూర్యప్రకాష్
- గ్రామాల్లో జోరుగా ప్రచారం



ఎన్నికల ప్రచారం చేస్తున్న రామచంద్రపురం ఎమ్మెల్యే అభ్యర్థి సూర్యప్రకాష్



వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న సూర్యపకాష్

కె.గంగవరం: సీఎం జగనన్న ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమం దరిచేరిందని, గత టీడీపీ ప్రభుత్వం ప్రజలను దోచుకుందని రామచంద్రపురం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. మండలంలోని తాళ్లపోడు, భట్లపాలిక గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో పేదలు ఏ లబ్ధి పొందాలన్నా జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లించుకోవాల్సి వచ్చేదని, కానీ జగనన్న ప్రభుత్వంలో అర్హుల ఇంటికే సంక్షేమం చేరిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన సాగిస్తున్నారని తెలిపారు. కుల, మత, పార్టీల బేధాల్లేకుండా అందరికీ పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సంక్షేమ ప్రభుత్వం కావాలో, జన్మభూమి కమిటీలు కావాలో ప్రజలు ఇప్పటికే ఆలోచించి ఫ్యాన్‌కు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా రాపాక వరప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఎంపీపీ పంపన నాగమణి, సర్పంచులు చప్పిడి శ్రీను, యలమంచిలి పద్మావతి, మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు బత్తుల అప్పారావు, బీసీ నాయకుడు పంపన సుబ్బారావు, ఎంపీటీసీ కోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరిక

భట్లపాలిక శివారు మెరకపాలంనకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కాటే ఏడుకొండలు, కొరమాటి రామకృష్ణ, కాటే శేఖర్‌బాబు, కొరమాటి శ్రీను, కొరమాటి స్వామి, జల్లి జగదీష్, కాటే మణికంఠ, కాటే విజయ్‌కుమార్, కొరమాటి నాగేష్, కాటే వెంకటేష్, కాటే శ్రీను, ఈర్లే కొండబాబు, కాటే సత్యనారాయణ, గుడాల వీర్రాజు, గుడాల చంద్రరావు, గిడ్ల తిరుపతి, కాటే వెంకటేశ్వర్లుతో పాటు 100 మంది వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే పిల్లి సూర్యప్రకాష్ సమక్షంలో పార్టీలో చేరారు. వారు మాట్లాడుతూ సీఎం జగన్ పాలనకు ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. పార్టీ పరిశీలకుడు చింతలపాటి శ్రీనువాసరాజు, సర్పంచ్ యలమంచిలి సత్యనారాయణ, ఎంపీటీసీ జిల్లెల బాలు, సొసైటీ చైర్మన్ మేడిశెట్టి రమణ, గ్రామ కన్వీనర్లు నరాల శ్రీను, కట్టా తిరుమల, మోర్త చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రపురం అంకంవారి వీధిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న దివ్యశ్రీ, స్వాతి తదితరులు

సకుటుంబ సమేతంగా..

రామచంద్రపురం: నామినేషన్ల పర్వం ముగియటంతో నియోజకవర్గంలో పార్టీల ప్రచారం జోరందుకుంది. వైఎస్సార్ సీపీ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ సతీమణి దివ్యశ్రీ మహిళలతో కలసి ప్రచారంలో పాల్గొంటున్నారు. సూర్యప్రకాష్ వదిన స్వాతి కూడా ప్రచారంలో ముందుంటున్నారు. పట్టణంలోని 3వ వార్డు అంకం వారి వీధిలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి నేతృత్వంలో కౌన్సిలర్లు, మహిళలు, పార్టీ నేతలు ఇంటింటా ప్రచారం చేశారు. దివ్యశ్రీ, స్వాతిలు ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును వివరిస్తూ తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ ప్రచారంలో పాల్గొంటున్నారు. పార్టీ పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు తోట అమ్మాజీ, సీతారామలక్ష్మి, నాగమణి, మల్లిడి సాయిలక్ష్మి, వాడ్రేవు సాయిప్రసాద్, కేతా శ్రీను, కొప్పిశెట్టి శ్రీను, పెంటపాటి శ్రీను, పోతంశెట్టి గోపాలకృష్ణ, బావాల భద్రరావు, కొసన ప్రసాద్, పిట్టా నాని, యనమదల సుబ్రహ్మణ్యం, తోట సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మహా సుదర్శన యాగం

హాజరైన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



అర్తమూరులో మహా సుదర్శన యాగంలో పాల్గొన్న త్రిమూర్తులు

మండపేట: అర్తమూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన మహా సుదర్శన యాగం గురువారంతో ముగిసింది. రెండ్రోజుల పాటు నిర్వహించిన ఈ యాగం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తిరిగి పదవీ స్వీకారం చేయాలని, 175 సీట్లు గెలవాలని కోరుతూ విశాఖపట్నానికి చెందిన ప్రముఖ వేదపండితులు ఇలపర్తి భాను వెంకటరత్నం శర్మ బృందం ఈ కృతువును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తోట త్రిమూర్తులు మాట్లాడుతూ అర్తమూరు గ్రామం ఆధ్యాత్మిక గ్రామమని, ఈ గ్రామంలో నిత్యం పూజలు జరుగుతాయని ఆయన అన్నారు. ఎస్వీఎస్సార్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు సత్తి బులిస్వామిరెడ్డి, ఎంపీపీ అధ్యక్షుడు వుండమట్ల శ్రీనివాస్, జెడ్పీటీసీ కుడుపూడి భవాని రాంబాబు, సర్పంచులు బూరిగ ఆశీర్వాదం, వరదా చక్రవర్తి, పెదపాటి సత్యనారాయణ మూర్తి, గారపాటి సౌజన్య అశోక్‌కుమార్, వైఎస్సార్ సీపీ రూరల్ కన్వీనర్ పల్లా వీరబాబు, ఏఎంసీ డైరెక్టర్ పలివెల సుధాకర్, గంధం సూరిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే వైఎస్సార్ సీపీ అజెండా



వి.సావరం ఎన్నికల ప్రచారంలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న తోట త్రిమూర్తులు

రాయవరం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతాయన్న విషయాన్ని ప్రజలు నమ్ముతున్నారని మండపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. మండలంలోని వి.సావరం, వెదురుపాక, నదురుబాద గ్రామాల్లో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ చంద్రబాబు మూడు పార్టీల పొత్తుతో ప్రజల్ని మభ్య పెట్టేందుకు ప్రజల ముందుకు వస్తున్నారని, అతని మాటలు నమ్మవద్దన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలతోనే పొత్తు పెట్టుకుని దేవుడి ఆశీర్వచనాలతో మీ మధ్యకు వస్తున్నారన్నారు. చంద్రబాబు 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఒక్క సంక్షేమ పథకం ఇవ్వలేదన్నారు. పేదలకు మంచి చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని తెలుగుదేశం పార్టీ నేత చంద్రబాబునాయుడు, ఆయన దత్తపుత్రుడితో కలిసి దూషించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. మంచికి, చెడుకు మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఓటు అడిగేందుకు ప్రజల మధ్యకు వస్తున్న జగనన్నకు జనం నీరాజనాలు పడుతున్నారన్నారు. తోట వెంట జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కాకి కృష్ణవేణి, మల్లిడి సూరారెడ్డి, చింతపల్లి శ్రీనివాసరావు, ఉప సర్పంచులు వెలగల సత్యనారాయణ రెడ్డి, మిర్తిపాటి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు సిరికి కృష్ణారావు, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు ఆరిఫ్, ఎంపీటీసీ సభ్యులు, అధిక సంఖ్యలో వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తరలివచ్చిన అభిమానులకు కృతజ్ఞతలు

మండపేట: ఒకే ఒక పిలుపునకు నియోజకవర్గం నులుమూలల నుంచి అశేషంగా తన నామినేషన్‌కు తరలి వచ్చి విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలని వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. స్థానిక విజయలక్ష్మి నగర్‌లో గురువారం మీడియా సమావేశం నిర్వహించి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభిరామయ్యచౌదరి, ఎస్సీ, బీసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. బుధవారం వేసిన తన నామినేషన్ కార్యక్రమానికి ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు అనూహ్య రీతిలో వేలాదిగా తరలి వచ్చారన్నారు. తనపై చూపించిన ప్రేమాభిమానాలు జీవితాంతం గుర్తు పెట్టు కుంటానని అన్నారు. అందరూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ నక్కా సింహాచలం, వైస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, కౌన్సిలర్లు మందపల్లి రవి కుమార్, సవరపు సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పలివెల సుధాకర్, ఎస్సీ నాయకులు తుపాకుల ప్రసన్నకుమార్, సన్మాల ధనరాజు, ఉండ్రాజవరపు అర్జున్, పాలమాల సత్తిబాబు, బూర అమ్ములు, పాలంగి కృష్ణకిశోర్ పాల్గొన్నారు.

నీచ, కుల రాజకీయాలు చేసేది నువ్వా నేనా?

- అన్నదమ్ముల్లా కలిసుండే కులాల మధ్య చిచ్చు పెట్టేది ఎవరు
- ఎమ్మెల్యే వేగుళ్లపై ఎమ్మెల్సీ తోట ఆగ్రహం



ఎస్సీ నాయకులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

మండపేట: వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో తన పబ్బం గడుపుకోవడానికి నీచమైన రాజకీయాలు, కులాల మధ్య చిచ్చుపెట్టే రాజకీయాలు చేసేది నువ్వా నేనా అంటూ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుపై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విజయలక్ష్మి నగర్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రైస్ మిలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, ఎస్సీ నాయకులతో కలిసి మాట్లాడారు. నియోజకవర్గంలో నీచ రాజకీయాలు చేసేది ఎవరో ప్రజలందరికీ విధితమేనన్నారు. విభజించు పాలించు అనే విధానాన్ని చాపకింద నీరులా అమలు చేసిన మీరు చేసింది నీచ రాజకీయమా లేక కులాలు విడదీయకుండా వర్గాల వారీగా సమావేశాలు పెట్టి వారి అభివృద్ధిని కాంక్షించే నేనా అని ప్రశ్నించారు. చంద్రబాబు ఏదో హామీ ఇచ్చారని చెప్పి అన్నదమ్ముల్లా కలిసుండే మాల మాదిగలను విడదీసే మీటింగులు పెట్టేది మీరేనని వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో ఉండే బీసీలను ముక్కలుగా తెగ్గొట్టి మీటింగులు పెట్టేది మీరు కాదా అంటూ ఆయనపై ధ్వజమెత్తారు. ఆఖరికి కాపులను కూడా విడదీసే కాపుల్లో చిచ్చు పెట్టారని ఆరోపించారు. టీడీపీ. వైఎస్ఆర్, జనసేన, బీజేపీ కాపుల కింద విభజించి పాలిస్తున్న మీర తనపై విమర్శలు సిగ్గుచేటని ఆక్షేపించారు. అంతేగాక ఎన్నికలప్పుడే పెద్ద అల్లుడుని తెర మీదకు తీసుకొచ్చి మా అల్లుడు కాపు అని నమ్మించి ఓట్లు దండుకోవాలని చూసేది మీరా నేనా అంటూ తూర్పార పట్టారు. ఆయన కాపా అనేది ఎవరూ అడగలేదన్నారు. ఇవన్నీ ఎవరు చెబుతున్నారు, ఎందుకు చెబుతున్నారని విమర్శించారు. మా పెద్ద అల్లుడు కాపు చెప్పుకుంటున్న ఏనాడైనా కాపు సభలు సమావేశాలకు హాజరయ్యారా అంటూనే , ఆయన కాపో కాదో అనే మీకే తెలియాలని చురకలు వేశారు. దీన్నిబట్టి చూస్తుంటే ఎవరు నీచమైన రాజకీయాలు చేస్తున్నారో అర్థమౌతుందన్నారు. కాపుల సమావేశం పెడితే వారు అభివృద్ధి చెందాలని నాలుగు మంచి మాటలు చెప్పానే గానీ మీలాగ కాపులను విడదీసే మీటింగులు పెట్టలేదని ధీటుగా సమాధానమిచ్చారు. అదేవిధంగా నియోజకవర్గంలో చిన్న చిన్న కులాల వారిని ,బీసీలుగా ఉన్న వారందరితోనూ ఆత్మీయ సమావేశం పెట్టి చైతన్య పరిచామన్నారు. ఇందులో తాను చేసిన నీచరాజకీయమేంటో చెప్పాలన్నారు.

కాగా ఈ నెల 28 ఎస్సీ, ఎస్టీల ఆత్మీయ సమావేశాన్ని మండపేటలోని సూర్యా ఫంక్షన్ హాలులో నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలో వుండే ఎస్సీ, ఎస్టీలుగా వ్యవహరించే అన్ని కులాల సోదరులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్సీ సమావేశం ఏర్పాటుపై ఎస్సీ ఎస్టీ నాయకులతో సమీక్ష జరిపారు. సమావేశంలో ఎంఎంసీ చైర్మన్ నక్కా సింహాచలం, వైస్‌చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు, పార్టీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, ఏడిద గ్రామ కమిటీ అధ్యక్షుడు పలివెల సుధాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సమతం పాపారావు, సన్మాల ధనరాజు, కోనాల చంద్రబోస్, పొలమాల సత్తిబాబు, బూర అమ్ములు, బూర చిన్న, ఉండ్రాసపు అర్జున్, పాలంగి కృష్ణకిషోర్, మాజీ ఎంపీటీసీ తుపాకుల ప్రసన్నకుమార్, కొడమంచిలి భాస్కరరావు, వీరెల్లి సత్యానారాయణ ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

కరోనాలో ప్రజలకు కనీస సాయం చేశారా?

వేగుళ్లకు ఎమ్మెల్సీ తోట సూటి ప్రశ్న



పలు వార్డుల నుంచి పార్టీలో చేరిన వారితో తోట త్రిమూర్తులు

మండపేట: కరోనా సమయంలో ప్రజలకు కిలో బియ్యమయినా పంపిణీ చేశావా అని మండపేట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి తోట త్రిమూర్తులు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సూటిగా ప్రశ్నించారు. గురువారం 26వ వార్డులో టీడీపీ మాజీ కౌన్సిలర్ ఎలుబండి సత్యవతి వైఎస్సార్ సీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తోట మాట్లాడుతూ వేగుళ్ల జోగేశ్వరరావుకు రైస్ మిల్లులు ఉన్నాయి కరోనా సమయంలో ప్రజలకు ఏ విధమైన సేవలు అందించలేదన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఆయా వార్డుల్లో ప్రజలకు బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందించారన్నారు. వేగుళ్ల జోగేశ్వరరావు మూడు పర్యాయాలు శాసన సభ్యుడిగా పోటీ చేశారని మొదటి సారి రూ.500 , రెండో సారి రూ.1000 , మూడోసారి రూ.1500 రూపాయలతో ఓట్లు కొనుగోలు చేసి ఎమ్మెల్యే అయ్యారని ఆయన విమర్శించారు. వేగుళ్ల నైజాన్ని గ్రహించిన టీడీపీ కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు తమ పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. పార్టీ నాయకులు ముక్కా సుబ్రహ్మణ్యం, నేమాని రాజశేఖర్, సదపతి జయబాబు, ముక్కా దాలయ్య, టేకిముడి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిలో ఎలుబండి ప్రసాద్, గోసాల సత్తిబాబు, పందిరి అమ్ములు, కేతా నాగమణి, సిద్దిన లక్ష్మి, ఆకుల శ్రీనివాస్, అలమండ కృష్ణ, కేతా సుబ్బారావు, అమలదాసు నాగమణి, అమలదాసు గణిరాజు, భారతి సునంద, అలుగోలు సత్యనారాయణ, ఆసుపు లక్ష్మి, మరకాడ మేఘన, బాదం వెంకటేష్, సెల్లా సాయిమణికంఠ, నురుకుర్తి నవీన్ దుర్గాకుమార్, మానుపాటి ప్రసాద్, గోసాల వెంకటలక్ష్మి, పితాని శేషారత్నం, కిల్లంపల్లి సౌభాగ్యలక్ష్మి, గంధం వీరన్న, అద్దంకి సత్యనారాయణ, తేలు వెంకటేష్, గాడి దుర్గాప్రసాద్ తదితరులు వున్నారు. మండపేట పట్టణంలో 15, 29 వార్డులకు చెందిన పలువురు జనసేన కార్యకర్తలు గురువారం వైఎస్సార్ సీపీ పార్టీలో చేరారు. స్థానిక విజయలక్ష్మి నగర్‌లో పార్టీ కార్యాలయంలో శాసన మండలి సభ్యుడు తోట త్రిమూర్తులు సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ నాయకుడు జిన్నూరి సత్యసాయిబాబా ఆధ్వర్యంలో చేరిన వారిలో మోటుపల్లి బాబూరావు(బాబి), మోటుపల్లి నారాయణరావు, సత్తి వీరవెంకటసత్యనారాయణ, గూరపురెడ్డి గోవించు, గనిశెట్టి రాజేష్, గనిశెట్టి సూర్యచంద్రులు వున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తోట పృథ్వీరాజ్, పేపర్తి సత్యనారాయణ(సాంబు, శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు పంపన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల పర్వం

- 16 మంది అభ్యర్థులు, 25 సెట్ల నామినేషన్ల దాఖలు
- నేడు పరిశీలన



ఆఖరి రోజున నామినేషన్ వేసిన కోన వీరవెంకట సత్యనారాయణ

మండపేట: మండపేట అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్ల చివరి రోజు గురువారం సాయంత్రానికి మొత్తం 16 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల అధికారి డీవీఎస్ ఎల్లారావు తెలిపారు. వీరు 25 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని చెప్పారు. శుక్రవారం నామినేషన్లను పరిశీలన ఉంటుందన్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 27వ తేదీ నుంచి 29వరకూ గడువు ఉందన్నారు. చివరి రోజే ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేస్తామన్నారు. జాతీయపార్టీ కాంగ్రెస్‌తో పాటు వైఎస్సార్ సీపీ, టీడీపీ, బీఎస్పీ, లిబరేషన్ కాంగ్రెస్, నవతరం పార్టీ, ఇండిపెండెంట్లు నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఉన్నారన్నారు.

చివరి రోజున ముగ్గురు నామినేషన్లు దాఖలు బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా గుర్రపు కొట్టియ్య తమ నామినేషన్‌ను దాఖలు చేశారు. అదే విధంగా ఇండిపెండెంటు అభ్యర్థులుగా కోన వీరవెంకట సత్యనారాయణ, కోన శ్రీకృష్ణ నామినేషన్లు సమర్పించారు.

నామినేషన్లు దాఖలు చేసినవారు వీరే..

తోట త్రిమూర్తులు – వైఎస్సార్‌సీపీ రెండు సెట్లు
తోట పృథ్వీరాజ్ – వైఎస్సార్‌సీపీ రెండు సెట్లు
వేగుళ్ల జోగేశ్వరరావు – టీడీపీ నాలుగు సెట్లు
వల్లూరి సాయికుమార్ – టీడీపీ రెండు సెట్లు
కామన ప్రభాకరరావు – కాంగ్రెస్ ఒక సెట్టు
కామన సత్యవాణి – కాంగ్రెస్ ఒక సెట్టు
గుర్రపు కొట్టియ్య – బీఎస్పీ ఒక సెట్టు
నందికోళ్ల రాజు – నవతరం పార్టీ రెండు సెట్లు
నల్లా చిన్నారావు – లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఒక సెట్టు
కోన సూర్యభాస్కరరావు – స్వతంత్ర రెండు సెట్లు
మార్ని సత్యనారాయణ – స్వతంత్ర రెండు సెట్లు
మందపల్లి రవి – స్వతంత్ర ఒక సెట్టు
సాదె డేవిడ్‌రాజు– రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఒక సెట్
రాయుడు శ్రీనివాస్ – స్వతంత్ర ఒక సెట్టు
కోన వీరవెంకటసత్యానారాయణ – స్వతంత్ర ఒక సెట్టు
కోన శ్రీకృష్ణ – స్వతంత్ర ఒక సెట్టు

మనసారా కొలిచి.. భక్తితో మురిసి

ఘనంగా ధనమ్మ తల్లి తీర్థ మహోత్సవాలు



ధనమ్మతల్లి అమ్మవారు



ధనమ్మతల్లి ఆలయాల ఎదుట భక్తజన సంద్రం

కాజులూరు: కాజులూరు మండలం గొల్లపాలెం, కరప మండలం కొంగోడు గ్రామాల సరిహద్దులో వెలసిన ధనమహాలక్ష్మి (ధనమ్మతల్లి) అమ్మవారి తీర్థ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. బుధవారం రాత్రి రెండు గ్రామాల్లోనూ కోలసంబరాలు, గారడీ, కోయమేళాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, గరగ నృత్యాలతో జాతర మహోత్సవాలు నిర్వహించారు. గురువారం వేకువజాము నుంచి ఆలయాల వద్ద తీర్థం జరిగింది. కాకినాడ, రామచంద్రపురం, మండపేట, యానం, కోటిపల్లి తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సుమారు 250 ఏళ్ల కిందట రెండు గ్రామాల సరిహద్దుల్లో ధనమహాలక్ష్మి (ధనమ్మ) అమ్మవారికి రెండు ఆలయాలు ఏర్పాటు చేశారు. నాటి నుంచి ఈ రెండు గ్రామాల ప్రజలు ధనమ్మ అమ్మవారిని గ్రామ దేవతగా కొలుస్తున్నారు. గురువారం ఉదయం ఆరు గంటల నుంచి భక్తుల తాకిడి ప్రారంభమై క్రమేపి పెరిగింది. ఎండ తీవ్రతను సైతం లెక్క చెయ్యకుండా భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో కాకినాడ- కోటిపల్లి రోడ్‌లో కరప మండలం గొర్రిపూడి నుంచి కాజులూరు మండలం ఆర్యావటం వరకూ రహదారి జనసంద్రంగా మారింది. సుమారు 50 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని అంచనా. తీర్థ మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి ఆలయాలను, పరిసర ప్రాంగణల్లోనూ పందిళ్లు వేసి విద్యుత్ దీపాలు, భారీ కటౌట్‌లతో సుందరంగా అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహక కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులు, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు రహదారి పొడవునా చలివేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. రాత్రి ఎనిమిది గంటల నుంచి ఆలయాల వద్ద భారీ ఎత్తున బాణసంచా కాల్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కరప, గొల్లపాలెం, కొరంగి, ఇంద్రపాలెం, పోలీస్ స్టేషన్ల సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. కాకినాడ, కోటిపల్లి రహదారిపై ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనాలను గొల్లపాలెం పంచాయతీ వెనుక రహదారి నుంచి కొంగోడు మీదుగా గొర్రిపూడి వైపునకు మళ్లించారు.

పీఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి



పీఎంపీల సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణార్జున చౌదరి

మండపేట: మండపేట అసెంబ్లీ నియోజకవర్గంలో పీఎంపీ వైద్యుల సమస్యల పరిష్కారానికి తాను, శాసన మండలి సభ్యుడు తోట త్రిమూర్తులు సంయుక్తంగా కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బిక్కిన కృష్ణార్జున చౌదరి పేర్కొన్నారు. గురువారం ఆలమూరు రోడ్డు సూర్యాగ్రాండ్స్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ పీఎంపీ ఆత్మీయ సమావేశం జరిగింది. పీఎంపీ నాయకుడు కోన సత్యనారాయణ అధ్యక్షత వహించిన సమావేశానికి డాక్టర్ బిక్కిన, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పీఎంపీలకు మండపేట పట్టణంలో కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు స్థల సేకరణకు కృషి చేస్తామన్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడిన పీఎంపీల సేవలు మరువలేనివని ప్రశంసించారు. బిక్కిన కృష్ణార్జున చౌదరి పీఎంపీలకు ఇచ్చిన హామీని నిలబెడతామని, గ్రామీణ వైద్యులు ముఖ్యమంత్రి వైఎస్ నాయకత్వాన్ని బలపరచాలని, పీఎంపీలు తన అభ్యర్థిత్వాన్ని, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్ అభ్యర్థిత్వాలను బలపరుస్తూ ఓట్లు వేయాలని కోరారు. సమావేశంలో యువనేత తోట పృథ్వీరాజ్, పీఎంపీ అసోసియేషన్ నాయకులు గంగుమళ్ల రాంబాబు, బల్లా వెంకటరమణ, మారిశెట్టి సత్యానారాయణ, భద్రరావు, వానపల్లి కనకరాజు, సూరంపూడి సత్యనారాయణ, వీరబాబు, వైఎస్సార్‌సీపీ నాయకుడు అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.